# మావోయిస్టు అగ్రనేత సుధాకర్ ఎన్‌కౌంటర్

- దళపతిని కోల్పోయి అసలే కష్టాల్లో పడిపోయిన మావో పార్టీకి ఎదురుదెబ్బ
- బీజాపూర్‌లోని నేషనల్ పార్క్ ప్రాంతంలో కాల్చివేత
- సుధాకర్ మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, పొలిటికల్ స్కూలు ఇన్‌చార్జి
- 2004లో ఆర్కేతో పాటు శాంతి చర్చలకు వచ్చిన సుధాకర్
- స్వస్థలం ఏలూరు జిల్లా సత్యవోలు..సుధాకర్ తలపై రూ. కోటికిపైగా రివార్డు
- ఎన్‌కౌంటర్ నుంచి తప్పించుకున్న అగ్రనేతలు బండి ప్రకాశ్, పాపారావు?

**కొత్తగూడెం-నవభూమిబ్యూరో:** దళపతిని కోల్పోయి అసలే కష్టాల్లో పడిపోయిన మావోయిస్టు పార్టీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో గురువారం జరిగిన ఎన్‌కౌంటరులో మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ సు?ధాకర్ అలియాస్ గౌతమ్ (65) మృతి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంతో 2004లో మావోయిస్టు పార్టీ జరిపిన చర్చల్లో ప్రతినిధిగా సుధాకర్ పాల్గొన్నారు. ఆ చర్చల అనంతరం దండకారణ్యం చేరుకుని అక్కడే తన కార్యకలాపాలు సాగిస్తున్నారు. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో సుధాకర్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావు, ఇతర ముఖ్య నేతలు సంచరిస్తున్నారన్న సమాచారంతో డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో ఇరుపక్షాల నడుమ ఎదురుకాల్పులు జరిగాయని, కాల్పులు ఆగిన తర్వాత వెళ్లి చూడగా సు??ధాకర్ మృతదేహం కనిపించిందని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో ఏకే 47ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆయన తలపై ఛత్తీస్‌గఢ్‌లో రూ. 40 లక్షల రివార్డు ఉంది. ఏపీ, ఒడిశా తదితర రాష్ట్రాలు ప్రకటించిన వెలలను కూడా కలిపితే ఆయనపై రూ.కోటికి పైగానే రివార్డు ఉంది.

మావోయిస్టు పార్టీని నడిపిస్తున్న అగ్రనేతల్లో సుధాకర్ ఒకరు. రివల్యూషనరీ పొలిటికల్ స్కూల్, రీజినల్ బ్యూరోలకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు ఆంధ్రా- ఒడిశా సరిహద్దు ప్రాంతంలో (ఏవోబీ) మావోయిస్టు ఉద్యమానికి సుధాకర్ సుదీర్ఘకాలం నాయకత్వం వహించారు. ఎత్తుగడలు వేయడంలోనూ, ఉద్యమాన్ని విస్తృతపరచడంలోనూ ఆయనది అందెవేసిన చేయి అని పోలీసులు కూడా అంగీకరిస్తారు. ఆయన స్వగ్రామం ఏపీలోని ఏలూరు జిల్లా పెదపాడు మండలం సత్యవోలు. సుధాకర్‌ది అత్యంత పేద కుటుంబం. చదువు కోసం విజయవాడ వెళ్లిన తన సోదరుడు తిరిగి గ్రామానికి రానే లేదని ఆనందరావు చెబుతున్నారు. 40 ఏళ్ల క్రితం విద్యార్థి దశలో రాడికల్ సంఘం వైపు సుధాకర్ ఆకర్షితులయ్యారు. విజయవాడలో ఆయుర్వేద కళాశాలలో చదువుతున్నప్పుడే ఉద్యమబాట పట్టారు. 2004లో అప్పటి వై.ఎస.రాజశేఖర్ ప్రభుత్వం మావోయిస్టులను శాంతి చర్చలకు ఆహ్వానించింది. మావోయిస్టు పార్టీ అగ్రనేతలు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ, గణేశ్‌లతోపాటు సుధాకర్ అప్పుడు జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. చర్చల సందర్భంలో హైదరాబాద్‌లో కొంతకాలం బస చేశారు. అయితే, ఆ తర్వాత తిరిగి ఎప్పుడూ సుధాకర్ మైదాన ప్రాంతానికి రాలేదు. ప్రముఖ సినీ నటుడు కాకరాల కుమార్తెను ఉద్యమంలోనే పెళ్లి చేసుకున్నారు. కాగా, ఏపీకే చెందిన మరో నేత, మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు మే 21న నారాయణపూర్-బీజాపూర్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఇంతలోనే మావోయిస్టులు మరో ముఖ్య నాయకుడైన సుధాకర్‌ని



కోల్పోయారు. ఈ ఎన్‌కౌంటరును తమ విజయంగా పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

సుధాకర్ ఎన్‌కౌంటరు పట్ల పౌర హక్కుల సంఘాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. కేంద్ర కమిటీ సభ్యుడి హోదాలో సుధాకర్‌కు రెండంచెల భద్రత ఉంటుంది. ఒకవేళ ఎన్‌కౌంటర్ జరిగితే ఆయనతో పాటు ఉన్న అంగరక్షకులు కూడా మరణించే అవకాశం ఉంటుంది. కానీ ఘటనాస్థలంలో సుధాకర్ మృతదేహం మాత్రమే కనిపించింది. దీనిని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఆయనను ఎక్కడో పట్టుకుని ఛత్తీసగఢ్‌కు తీసుకొచ్చి కాల్చేశారని ఆరోపిస్తున్నాయి. సుధాకర్ ఒంటిపై యూనిఫాం కాకుండా మామూలు చొక్కా ఉన్న విషయాన్ని గుర్తుచేస్తున్నాయి. సుధాకర్ మరణంపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి.

**మిగిలింది వీళ్లే..**బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన నర్సింహాచలం అలియాస్ సుధాకర్‌తో కలిపి ఈ ఏడాది ఇప్పటి వరకూ నలుగురు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు కూడా ఉన్నారు. 2004లో నాటి పీపుల్స్‌వార్, మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ కలిసి మావోయిస్టు పార్టీగా ఏర్పడినపుడు 42 మందితో కేంద్రకమిటీ ఏర్పాటైంది. ఈ 21 ఏళ్లలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్లు, సహజమరణాలతో కేంద్ర కమిటీలోని సభ్యుల సంఖ్య 16కి తగ్గిపోయింది. రెండు దశాబ్దాల ప్రస్థానంలో మావోయిస్టు పార్టీ మధ్యభారతంలోని కొన్ని వేల కిలోమీటర్ల పరిధిలో జనతన సర్కార్ పేరుతో సమాంతర ప్రభుత్వాన్ని నడిపింది. అబూజ్‌మడ్ వంటి కంచుకోటలను ఏర్పాటు చేసుకుని నాయకులను, క్యాడర్‌ను కాపాడు కుంది. కానీ, ప్రస్తుతం కేంద్రప్రభుత్వం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌తో ఆ పార్టీ శ్రేణులు చెల్లాచెదర య్యారు. వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో భారీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. మృతుల్లో కీలక నాయకులు కూడా ఉంటున్నారు. ఈ ఏడాది జనవరిలో ఛత్తీసగఢ్, ఒడిశా సరిహద్దుల్లోని కుల్హాదీఘూట్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడైన రామచంద్రారెడ్డి అలియాస్ జయరాం, అలియాస్ చలపతి మరణించారు. ఆ తర్వాత మే నెలలో బీజాపూర్ జిల్లా ఉసూర్ సమీపంలోని లంకపల్లి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న మరణించారు. అదే నెలలో నారాయణపూర్‌లో జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో ఏకంగా మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ప్రాణాలు కోల్పోయారు.




నవభూమి

తెలంగాణ

అనుబంధం

6 జూన్,2025 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# నేటి నుండి బడిబాట ప్రారంభం

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈవో వెంకటేశ్వర చారి



**కొత్తగూడెం జూన్ 5 నవభూమి జిల్లా బ్యూరో:**రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం నేటి నుండి జిల్లాలో బడిబాట కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి తెలిపారు. ఈ బడిబాటలో ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని ఆదేశించారు. రాష్ట్ర విద్యాశాఖ అందించిన షెడ్యూల్ ప్రకారం ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు కార్యక్రమాలను నిర్వహించి పాఠశాలలో పిల్లలు చేరిన వివరాలను సూచించిన వెబ్సైట్లో ప్రతిరోజూ సాయంత్రానికల్లా నమోదు చేయాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు, మండల అభివృద్ధి అధికారుల సహకారంతో మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకొని ఆ కమిటీల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించాలి. అంతేగాక స్వయం సహాయక సంఘాల సభ్యులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను, గ్రామ పెద్దలను, గౌరవ ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేసి, ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలకు అందిస్తున్న వివిధ రకాల వనరులైన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, కృత్రిమ మేధ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు వంటి సౌకర్యాలను విస్తృత ప్రచారం ద్వారా ప్రజలందరకు చేరవేయాలని ఆదేశించారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

## అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్

**ములకలపల్లి జూన్ 5 నవభూమి:** అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ గన్యా నాయక్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్ మాట్లాడుతూ విత్తనాలు ఎరువులు పురుగు మందులు రైతులకు అందుబాటులో ఉండేలా అధికారులు చూడాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని, నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే కంపెనీలను, నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ మొదలు కాకమునుపే రైతులకు విత్తనాలు ఏరువులు పురుగు మందులు అందుబాటులో ఉండాలని, రైతులకు, కౌలు రైతులకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ పరికరాలు రైతులకు కౌలు రైతులకు సగం సబ్సిడీ తో ప్రభుత్వమే అందించాలని ఎస్సీ ఎస్టీ మైనారిటీ రైతులకు ఉచితంగా వ్యవసాయ పరికరాలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా నాయకులు నూపా భాస్కర్, అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ కార్యదర్శి నకిరికంటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు మండల నాయకులు మడకం యర్రన్న తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పుట్టగొడుగుల్లా ప్రైవేటు పాఠశాలలు

### విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి



**మంగపేట, జూన్ 03-నవభూమి:** మండలంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలో పుట్టగొడుగుల పుట్టకొస్తున్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి మాట్లాడుతూ మండలంలోని ఏవైతే ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయో పర్మిషన్ ఉందో లేదో అని వాటిని విచారణ జరిపి వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దానితోపాటు ఆయ పాఠశాలలో కాంపౌండ్ వాల్ ,బాత్రూంలో, ఫ్యానులు, పూర్తిస్థాయిలో ఉన్నాయో లేవని అదేవిధంగా క్వాలిఫికేషన్ టీచర్స్ ఉన్నారో లేరాని ఇవన్నీ విచారణ జరిపించాలని పేదా మధ్యతరగతి ప్రజల దగ్గర ఫీజులు ఎక్కువ వసూలు చేసిన గాని వారిని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యార్థులు అంతా ఏకమై ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# గ్రామానికి మంత్రి జూపల్లి సహకారంతో మంచినీటి సరఫరా

### జిల్లా పర్యాటక శాఖ అధికారి

### కల్వరాల నరసింహ, ఎఈ విశ్వనాథ్



**వీపనగండ్ల జూన్ 5 -నవభూమి:** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలోని మొదటి వార్డు లో ఉన్న మినీ ట్యాంక్ కు గత రెండు సంవత్సరాల నుండి త్రాగునీరు సరఫరా లేక వృథాగా ఉండటంతో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ నూతన పైప్ లైన్ ను నిర్మించి త్రాగునీరు వచ్చేలా చేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారు. అలాగే వీపనగండ్ల మండల మిషన్ భగీరథ ఏఈ విశ్వనాథ్ తో కలిసి మినీ ట్యాంక్ ను పునఃప్రారంభించి త్రాగునీటి నీ విడుదల చేయడం జరిగింది.దీని వలన ట్యాంక్ చుట్టూ పక్కల ఉన్న ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కొంత మేర ఈ ట్యాంక్ ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# గోవర్ధనగిరి గ్రామానికి విద్యుత్ కేవీ సబ్ స్టేషన్ మంజూరు. హర్షం వ్యక్తం చేసిన గ్రామ నాయకులు



**వీపనగండ్ల జూన్ 5 -నవభూమి:** వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి 33/11 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయించినందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు యూత్ కాంగ్రెస్ నాయకులు ధర్గేష్, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు దర్గేష్ మాట్లాడుతూ,,, మా గ్రామానికి విద్యుత్ సరఫరా చేయడంలో కొంత అంతరాయం ఏర్పడడంతో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని గతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు వినతిపత్రం ఇచ్చామని అన్నారు. గ్రామ ప్రజల సమస్య పైన స్పందించి సబ్ స్టేషన్ ను మంజూరు చేయించినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టుకు ఆర్థిక సాయం

# అందించడం అభినందనీయం



జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ములుగు, జూన్ 04-నవభూమి:** యూనియన్లకు అతీతంగా ఇటీవల మృతి చెందిన నిరుపేద జర్నలిస్ట్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సాయం సేకరించి ఇవ్వడం అభినందనీయమని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.ఇటీవల ములుగు జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన తొగరి శంకర్ కుటుంబానికి తోటి జర్నలిస్టులు చేసిన 25 వేల రూపాయల సాయాన్ని బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. తొగరి శంకర్ గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలంటూ వివిధ ప్రచార మాధ్యమాల్లో మీడియా గ్రూపుల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పడమటింటి నగేష్, చల్ల గురుగుల రాజుల ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా 25 వేల రూపాయలు సేకరించడం జరిగింది. ఈ మొత్తాన్ని పోస్టల్ బాండ్ రూపంలో జర్నలిస్ట్ శంకర్ కుమార్తె సహస్రకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఇంత మంచి కార్యక్రమానికి ముందుండి విరాళాలను సేకరించిన పడమటింటి నగేష్ చల్లగురువుల రాజు.. సంఘు రంజిత్ లను కలెక్టర్ అభినందించారు. తమ వంతు సహాయంగా శంకర్ కుటుంబానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వీలైనంత సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బాధితులు జయశంకర్ భూపాల పల్లి జిల్లాకు చెందినవారు కావడంతో అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి సాయం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి... తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్. జిల్లా అధ్యక్షుడు చల్లగురువుల రాజు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘు రంజిత్, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

- విడుతల వారీగా అర్హులందరికీ ఇండ్లను ఇస్తాం
- బిఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలను ప్రజలు ఎవ్వరు నమ్మొద్దు
- మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి



**మంగపేట, జూన్ 04-నవభూమి:** అర్హులైనా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని విడుతల వారీగా అర్హులందరికీ ఇండ్లను ఇస్తాం అని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకం ను ప్రభుత్వ అధికారులచే ఎంక్వైరి చేపించి అర్హులకే సంక్షేమ పథకాలు అందిస్తామని అయన అన్నారు.బిఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలను ప్రజలు ఎవ్వరు నమ్మొద్దు అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకం లో ఒకటి ఇందిరమ్మ ఇల్లులను మొదట విడుత గా ప్రతి మండలం లో ఒక గ్రామాన్ని పైలేట్ ప్రాజెక్టు క్రింద ఆదర్శ గ్రామం ను తీసుకొని ఇండ్లు నిర్మాణం చేస్తున్నారు అదేవిధంగా రెండో విడుత గా మన మంగపేట మండలం లో పార్టీ లకు అతీతంగా అర్హులైనా సుమారుగా 583 ఇండ్ల ను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ కమిటీ చే ప్రొసీడింగ్స్ (ఇండ్ల పట్టాలను) ఇవ్వడం జరుగుతుంది మూడు, నాలుగు విడుతల్లో కూడ ఇండ్ల పంపణీ కార్యక్రమం ఉంటుంది కావున మొదటి, రెండవ, విడుతల్లో రానీ ప్రజలు ఎవ్వరు కూడ మాకు రాలేదు, రాదు అని నిరాశకు గురి కావొద్దు దిగులు చెందొద్దు అని తెలియజేస్తూ మంత్రి సీతక్క చొరవ తో అర్హత కలిగిన ప్రతి కుటుంభానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే దిశ గా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుంది అని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ తరుపున జయరాం రెడ్డి తెలిపారు.

## మోమిన్ పేటలో ఘనంగా శాసనసభ స్పీకర్

# గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినవేడుకలు



**మోమిన్ పేట్ -నవభూమి:** తెలంగాణ శాసనసభ స్పీకర్ వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే జనహృదయనేత గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మోమిన్ పేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయము 9 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో 18 మంది యువకులు రక్తదానాన్ని ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బ్రెడ్లు, పంపిణీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ముందు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, సుభాష్ గౌడ్, సురేందర్, సిరాజుద్దీన్, మహంతు స్వామి, నరసింహారెడ్డి, చంద్రయ్య, సోమారపు రవి, ఏరాజ్ పాష, అప్సర్, ఎజాస్ పటేల్, షానవాజ్,బాల్ రెడ్డి, గిరి సింగ్, లక్ష్మయ్య, వెంకట్ యాదవ్, కృష్ణ ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గడ్డం ప్రసాద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు






**వికారాబాద్ జిల్లా -నవభూమి:** వికారాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు పార్టీ నాయకులు, అభిమానులు, తెలంగాణ రాష్ట్ర శాసనసపాధిపతి శ్రీ. గడ్డం ప్రసాద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్ళు, జీవించాలని కోరుకుంటున్నాము, ఇంకా మరెన్నో ఉన్నత పదవులకు చేరుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము అన్నారు. అదేవిధంగా డాక్టర్స్ మరియు ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన సందర్భంగా సత్య భారతి ఫంక్షన్ హాల్ లో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# జనతా నగర్‌లో ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, జూన్ 4, -నవభూమి:** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట జనతా నగర్‌లో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహొూత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తిపూర్వకంగా కార్యక్రమాన్ని నిర్వహించగా, బండి రమేష్ ఆలయ నిర్వాహకులను అభినందించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రాంత ప్రజలందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, తూము సంతోష్, ఎల్లేష్ యాదవ్, సప్పిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## టీఎస్ యుటిఎఫ్ బడిబాట ప్రచార జాతను

# ప్రారంభించిన డిఈఓ అబ్దుల్ ఘని

- ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం
- టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య

**వీపనగండ్ల జూన్ 5 -నవభూమి:** ప్రభుత్వ పాఠశాలలోనాణ్యమైన విద్యనందించి, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం అని వనపర్తి డిఈ ఓ అబ్దుల్ ఘని అన్నారు. వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట ప్రచారజాతను డిఈఓ ప్రారంభించారు.డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని డి ఈ ఓ కోరారు. ఈ సందర్భంగా డిఈ ఓ అబ్దుల్ ఘని మాట్లాడుతూ,,, ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు.డిజిట్ బోధన చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, పాఠశాలల పరిరక్షణ కోసం పాటుపడాలని కోరారు. అలాగే స్వచ్ఛందంగా టి ఎస్ యుటిఎఫ్ చేస్తున్న కృషిని ఆయన తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల చేర్పించి పాఠశాల పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు.టిఎస్ యుటిఎఫ్ స్వచ్ఛందంగా చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య మాట్లాడుతూ,,, సామాజిక స్పృహ కలిగిన తమ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా బడిబాట ప్రచారజాత కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం భారమైన ఫీజులు నుంచి విముక్తి పొందాలన్నారు. ఆంగ్లంలో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. కాగా ప్రచార జాత పాన్ గల్, వీపనగండ్ల,శ్రీరంగాపూర్, పెబ్బేరు, కొత్తకోట మండలంలో పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఏ.యం.ఓ, మహానంది,టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు కే జ్యోతి,బి వెంకటేష్, బి.అరుణ,పి. శ్రీనివాస్ గౌడ్ ,యం.డి.హామీద్,టి.తిమ్మప్ప,జి. మురళి,సూరయ్య అయోధ్య రాములు,జి.కృష్ణ,డి.రాముడు, సురేష్ రిటైర్డు ఉద్యోగులసంఘం నాయకులు ఆర్.రామన్ గౌడ్,బి.నరేందర్, గ్రామ పెద్దలు తదితరులు, పాల్గొన్నారు.







# నూతన తహశీల్దార్‌ను సన్మానం చేసిన ప్రజాసంఘాల నాయకులు

**పరిగి,జూన్ 4 -నవభూమి:** గండీడ్ మండల నూతన తహశీల్దార్ ను కలిసి శాలువతో మండల అంబేద్కర్ సంఘం మరియు ఎంఆర్పిఎస్ కార్మిక సంఘం ఇతర ప్రజాసంఘాల నాయకులు సన్మానిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి భూమి సమస్యలు ఇతర సమస్యలు అన్నిటిని కూడా పరిష్కారం చేసి ప్రజలకు అండగా ఉండాలని మరియు అధికారులకు కూడా ప్రజాసంఘాల నాయకులు అందరం తమ వంతుగా సహకారం ఉంటుందని తెలియజేశారు. ఎమ్మార్వో మల్లికార్జున్ రావు మాట్లాడుతూ నా పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్న ప్రజలకు నేను అన్ని రకాలుగా సహకారం అందిస్తానని మరియు సమస్యలు పరిష్కారం చేస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ కస్లాపూర్ ఆశన్న భవన నిర్మాణ కార్మిక సంఘం మరియు కళాకారుల సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నప్ప ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య గండీడ్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు వెన్న చేడ్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుర్రాల చెన్నయ్య ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాగయ పల్లి శంకర్ అధికార ప్రతినిధి కామి సంజీవులు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కోట్యానాయక్ ఉపాధ్యక్షులు లక్కగల్ల నర్సింలు చెలిమిల్ల మాజీ ఉప నీరటి బాలక్రిష్ణ, సర్పంచ్ వడ్ల శ్రీనివాస్ కృష్ణంరాజు మెట్టు మొగులయ్య అయ్యి శ్రీనివాస్ లక్కగాళ్ల చంద్రశేఖర్ లింగాయ పల్లి గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లిలో రెండో రోజు రెవెన్యూ సదస్సులు

- పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్,తహసిల్దార్ కె.వెంకారెడ్డి

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం శేరిలింగంపల్లి మండల పరిధిలో రెండవ రోజు రెవెన్యూ సదస్సులు కొనసాగాయి. డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ కె.వెంకా రెడ్డి ఆధ్వర్యంలో దర్గా హుస్సేన్ షావలిలోని రాయదుర్గం వార్డ్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రాయదుర్గం ఖల్సా, రాయదుర్గం నవ్ ఖల్సా, రాయదుర్గం పాన్ మఖ్తా, రాయదుర్గం పైగా, దర్గా హుస్సేన్ షావలి, ఖాజాగూడ రెవెన్యూ గ్రామాలకు సంబంధించి మూడు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సదస్సులో గిర్దావర్ వై.చంద్రారెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.శేరిలింగంపల్లి మండల నాయిబ్ తహసిల్దార్ ఎ.దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ లో గల వార్డ్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మియాపూర్, రామన్నగూడ, మక్త మహబూబ్ పేట్ గ్రామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సదస్సులో గిర్దావర్ ఆర్ల శ్రీను, సీనియర్ అసిస్టెంట్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సుకు హాజరైన పలువురి సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.






# నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవడమే నా బాధ్యత

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**కొత్తగూడెం జూన్ 5 నవభూమి ప్రతినిధి:** దమ్మపేట అశ్వారావుపేట ములకలపల్లి చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మానవతా దృక్పథంతో ముందడుగు వేస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాలలో అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొందిన వారు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగ ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయించి హైదరాబాద్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో 245 అప్లికేషన్లను స్వయంగా గురువారం అధికారులకు అందజేశారు. బాధితులకు వీలైనంత త్వరగా సహాయం అందించాల్సిందిగా అధికారులను కోరారు పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నేడు రేపాకుల లాలయ్య స్తూప ఆవిష్కరణ



**కారేపల్లి,నవభూమి, జూన్05:** మాణిక్యరం శాఖ-2 కార్యదర్శి అమరజీవి రేపాకుల లాలయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాణిక్యారంలో లాలయ్య స్తూపం ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కే నరేంద్ర తెలిపారు. మాణిక్యారంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో నరేంద్ర మాట్లాడుతూ మాణిక్యారం ప్రాంతంలో ప్రజా సమస్యల పోరాటంలో ముందుండి లాలయ్య పోరాడారన్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. అమరజీవి లాలయ స్థూపాన్ని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పి సోమయ్య లు ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా జరిగే సభకు పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, నాయకులు బొంతు రాంబాబు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జా రామారావు, కరపటి సీతారాములు, వీరబాబు, పండగ కొండయ్య, కుర్సం శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### మధిర నియోజకవర్గ అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం/మధిర, నవభూమి, జూన్ 05:** ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అధికారులు చిత్తశుద్ధి తో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్, మధిర రైతు వేదికలో మధిర నియోజకవర్గ వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అందరు ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. అన్ని శాఖల వారు విధిగా సమావేశాలు నిర్వహించుకొని, పరస్పరం సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో అందేలా చూడాలన్నారు. రాబోయే వర్షకాలం దృష్టిలో వుంచుకొని శిధిలావస్థలో వున్న భవనాలను గుర్తించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను వ్యక్తిగత శ్రద్ధ తో పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష లో వివిధ శాఖలకు చెందిన మధిర నియోజకవర్గ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

■ అవగాహన సదస్సులో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి,నవభూమి,జూన్ 5 :** తెలంగా ణలో భూ సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక అధ్యయ నాలు, సమీక్షలు జరిపి కొత్తగా తీసుకొచ్చి న భూభారతి చట్టం రైతుల భూ వివా దాల పరిష్కారానికి, ఈ చట్టం వలన ఎ న్నో ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పి టిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.గురువారం కామేపల్లి మండలం బండిపాడు, రాయిగూడెం, రుక్కితండ లలో జరిగిన భూభారతి రెవి న్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొ ని మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ

గత ప్రభుత్వం రైతుల సమస్యల కొరకు తీసుకువచ్చిన ధరణి చట్టం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటి స్థానంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి, కొత్త గా భూభారతి చట్టాన్ని తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి తీసుకొచ్చిందని, దీనివలన భూ వివాదాలు సులభంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వ భూ ములను పరిరక్షించడానికి, కొన్ని దశాబ్దా లుగా పెండింగులో ఉన్న గ్రామకంఠం సమస్యలు కూడా ఈ చట్టంతో శాశ్వతంగా తీరనున్నాయని అన్నారు.

పెండింగ్ లో ఉ న్న సాదా బైనామాల సమస్యలు పరిష్క రించి క్రమబద్ధీకరించడం జరుగుతుంద ని, ప్రతి వ్యక్తికి ఉన్నట్లే వారి భూమికి ఆధార్ నెంబర్ లాగా భూధార్ నెంబర్ కే టాయిస్తారని, కొత్త పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వేనెంబర్ కు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ప్రతి నెంబర్ కు గూగు ల్ మ్యాప్ ద్వారా ట్యాగింగ్ వేసి భూమి సరిహద్దుల్ని కూడా నిర్ణయించే అవకాశం ఉందని, దాని వలన భూమి ఆక్రమించ బడటం గానీ, తప్పుడు



రిజిస్ట్రేషన్ చేయ డం గానికి కూడా ఎలాంటి అవకాశం ఉండదని చట్టం యొక్క ప్రయోజనాలను వివరించారు.మీ దగ్గరకు వచ్చిన అధికా రులకు భూమికి ఎలాంటి సమస్యలు ఉ న్నా దరఖాస్తులు ఇవ్వాలని, పరిష్కారం కేవలం 60 రోజులలో లభిస్తుందని, గతం లో ఏర్పడిన ధరణి చట్టం కొంతమందికే ప్రయోజనం చేకూర్చిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం పారదర్శకంగా, శాశ్వత సమస్యలకు పరి ష్కారం చూపిస్తుందని మల్లి బాబు యా దవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రఫీయుద్దీన్, రెవిన్యూ ఇన్స్పె క్టర్ విజయ, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ కన్నమాల శ్రీ ను, రైతులు గుగులోతు రవి,ఉబ్బని నాగా ర్జున చిన్న పోయిన కృష్ణ,సత్తి చిట్టిబాబు, ఉబ్బని ప్రసాదు, చిన్న పోయిన సత్యం, కానబోయిన వెంకట్ రాములు, శివుడు తదితర రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సకల సౌకర్యాలు ఏర్పాటు
- ప్రభుత్వ విద్యపై నమ్మకం కల్గించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి
- నారపనేనిపల్లి పాఠశాల పిల్లల రవాణకు సెవెన్ సీటర్ ఆటో ఏర్పాటు
- వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి.యూ.పి.ఎస్.
- పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం/వైరా, నవభూమి, జూన్ 05:** ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మెరుగ్గా ఉన్నాయని, ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి.యూ.పి.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం కనీసం బడి బాట కార్యక్రమంలో మరో 20 మంది విద్యార్థులు నమోదయ్యేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో రిజిస్టర్ ప్రకారం పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలు 56 వరకు ఉంటారని, వీరిలో ఈ సంవత్సరం కనీసం 20 మంది ప్రభుత్వ పాఠశాలకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రజలలో విశ్వాసం పెంచాలని అన్నారు. మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, వారు గొప్ప స్థాయికి ఎదిగారని, మారుతున్న కాలంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఏర్పాటు చేశామని అన్నారు. పిల్లలను పాఠశాలలకు తరలించడం కోసం 7 సీటర్ ఆటో లను ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 6 నెలల్లో స్పష్టమైన



మార్పు కనిపిస్తుందని అన్నారు. కోతుల సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓను ఆదేశించారు. పాఠశాలల్లో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ ల్యాబ్ లను వారం రోజులలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 92 మాత్రమేనని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నామని, మన దగ్గర నాణ్యమైన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో బడి బాట కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలు వివరించారు. ఖమ్మం జిల్లాలో తక్కువ విద్యార్థుల సంఖ్య ఉన్న 60 ప్రభుత్వ పాఠశాలలపై ఫోకస్ చేస్తూ ప్రజలలో నమ్మకం మళ్లీ తీసుకుని వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.తల్లి తండ్రులు ఒకసారి వచ్చి పాఠశాలలను చూస్తే తప్పనిసరిగా వారి అభిప్రాయం మారుతుందని, ప్రభుత్వ పాఠశాలలను నమ్మి పిల్లలను జాయిన్ చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఉమ, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరుని సేవలో పాలకుర్తి ఎమ్మెల్యే



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 5:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని గురువారం వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వ హించారు.ఎమ్మెల్యేయశస్విని రెడ్డితో పాటుగా ఆమె అత్తగారైన దేవాలయ తూర్పు ప్రకారమండపం నిర్మాణ దాత మామిడాల ఝాన్సీ రెడ్డి స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది.వారినిఆలయ అధికారులు,అర్చకులుదేవాలయ సాంప్ర దాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు వారికి స్వామివారి శేషవస్త్ర ములు,తీర్థ ప్రసాదములు,స్వామి వారి జ్ఞాపకఅందజేసి వేదఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమములో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,ఆలయ పర్యవేక్షణాధికారి కే విజయ కుమారి, సోమయ్య,కృష్ణ ప్రసాద్,అర్చకులు, సిబ్బంది,ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు,ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం





**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 5 :** మండల పరిధిలోని బనిగండ్లపాడు, బుచ్చిరెడ్డి పాలెం,చొప్పకట్లపాలెం,గోపవరం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న అంజనాద్రి గుట్టపై అభయ ఆంజనేయస్వామిఆలయ పునర నిర్మాణమహోత్సవంగురువారం ఘనంగా ఆలయఅర్చకులు వేదాంతం రాధాకృష్ణ మాచార్యులు,వేద పండితుల ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,అమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ మల్లు నందిని,ఎన్నారై హనుమండ్ల ఝాన్సీ రాణి,మాజీ జెడ్పి ఛైర్మన్ లింగాలకమల్ రాజుహాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఆలయప్రతిష్ట మహోత్సవానికి సహకరించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు.వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద కార్య క్రమాన్ని నిర్వహించారు.వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యంకలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో 7000 మంది భక్తులు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,మండల నాయకులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మంనగరం, నవభూమి, జూన్ 5:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (జూన్ 6న) శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎసాఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో బ్రాంచ్ మేనేజర్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ సర్వీస్ మేనేజర్ సంబంధిత ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు, ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, సూర్యాపేట జిల్లాల యందు ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 35 వేల వరకు ఉంటుందని తెలిపారు.

మొత్తం 54 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 05:** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం వైరా మండలం పూసలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా మనకు వచ్చే భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి చట్టం పరిధి మేరకు కృషి చేయాలని కలెక్టర్ తహసిల్దార్ కు సూచించారు. సాదా బైనామా దరఖాస్తులో భాగంగా లింక్ డాక్యుమెంట్ ఉండాలని, అదే విధంగా సంబంధిత దరఖాస్తులు చట్ట ప్రకారం తప్పనిసరిగా నమోదు చేసి ఉండాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తుల



పరిష్కారంలో భాగంగా ముందు క్షేత్ర స్థాయిలో భూమి ఎవరి కబ్జాలో ఉందో పరిశీలిస్తామని అన్నారు. డెస్క్ వర్క్ ద్వారా పూర్తి చేసే దరఖాస్తులను వెంటనే పరిష్కరించి డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ హక్కులలో పేరు మార్పు, డబుల్ ఎంట్రీ తొలగింపు వంటి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆర్.ఎస్.ఆర్. వంటి సమస్యలు క్షేత్ర స్థాయిలో భూ సర్వే ద్వారా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులను హైకోర్టు తీర్పు ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లను ప్రభుత్వం అనుమతి ఇచ్చి శిక్షణ అందిస్తున్నదని మన జిల్లాలో 600 మందికి ప్రస్తుతం శిక్షణ అందుతున్నదని, త్వరలోనే గ్రామ కంట సర్వేలు నిర్వహిస్తామని అన్నారు.

అసైన్మెంట్ భూముల క్రింద పేదలు ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సానుకూల దృక్పథంతో ఉందని, పెద్దలకు మాత్రం పట్టాలు అందవని కలెక్టర్ తెలిపారు.

అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు అవుతాయని వీటి ద్వారా త్వరలో భూమి లేని వారికి ఇంటి పట్టాలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేస్తుందని, ప్రజలు, భూ యజమానులు, రైతులు కూడా సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

భూ హక్కుల రికార్డులపై ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే గతంలో కేవలం సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం ప్రకారం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ



వరకు రెవెన్యూ కోర్టు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. భూ వివాదాలు ఇక్కడ ఖర్చు లేకుండా పరిష్కారం అవుతాయని కలెక్టర్ తెలిపారు. రైతులు సంప్రదాయ పంటలు మాత్రమే కాకుండా ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటలను సాగు చేయాలని అన్నారు. కోతుల బెడద, వరద వంటి సమస్యలు ఉండవని, 4వ సంవత్సరం నుంచి రైతుకు మంచి ఆదాయం వస్తుందని, అప్పటి వరకు అంతర్ పంటల వల్ల ఆదాయం ఆర్జించవచ్చని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని, ఎక్కడైనా అనర్హులకు ఇండ్లు చేరితే స్థానికులు ఫిర్యాదు చేయాలని వెంటనే లిస్టు నుంచి పేరు తొలగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస రావు, పంచాయతీ కార్యదర్శి ఎన్. శేషు రెడ్డి, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### 17 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాలకు

# దరఖాస్తు చేసుకోవాలి: ఐటీడీఏ పీఓ

**ఖమ్మంనగరం, నవభూమి, జూన్ 5:** జూన్ 17 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 3వ, 5వ, 8వ తరగతుల ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి ఖమ్మం జిల్లాకు చెందిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ప్రవేశం అందిస్తున్నామని, 3వ తరగతి విద్యార్థులకు (29) సీట్లు, 5వ తరగతి విద్యార్థులకు (14) సీట్లు, 8వ తరగతి విద్యార్థులకు (14) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 17 తో ముగుస్తుందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జూన్ 20న ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన ఐటీడీఏ భద్రాచలం ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను తరగతి వారీగా లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల్లో లక్ష యాభై వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు. దరఖాస్తుకు కుల, నివాస ధృవీకరణ పత్రం, గత సంవత్సరం చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు జత చేయాలని, ఆసక్తి గలవారు జూన్ 17 సాయంత్రం ఐదు గంటల లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెంబర్ ఎస్ - 30, జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నందు దరఖాస్తులను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 05:** ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్లో వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నేడు జిల్లాలో అనేక చోట్ల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు అర్బన్ పార్క్, ఇతర పల్లె ప్రకృతి వనాలలో ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో తగ్గించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వం వన మహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యం నిర్దేశించారని అన్నారు. ప్రతి శాఖల వారు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. గత 10 సంవత్సరాలలో నాటిన మొక్కలు, వాటి సర్వేయల్ రేట్ వివరాలతో కూడిన నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జూన్ నెలలో ముందస్తుగా మొక్కలు నాటేందుకు సైట్ లను జియో కోఆర్డినేట్స్ తో కలిపి గుర్తించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద నర్సరీలలో పెంచిన మొక్కలను వనమహోత్సవం క్రింద నాటాలని అన్నారు. మనం ఏ ప్రాంతంలో ఎటువంటి మొక్కలు నాటితే సర్వేయల్ రేట్ అధికంగా ఉంటుందో ప్రణాళికాబద్ధంగా చేయాలని అన్నారు. గత మూడు సంవత్సరాలలో ఎక్కడ ప్లాంటేషన్ చేశాము అక్కడ చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటడం, మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు.